

## మేరీ మట్టి మేరీ దేశ్ కలశ యాత్ర

**ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్**

అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలో గ్రామ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో బండపల్లి సుభద్ర ఆధ్వర్యంలో మేరీ మట్టి మేరీ దేశ్ కలశ యాత్రలో భాగంగా మొదటిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ముందుగా అతిథులను ఆహ్వానించి కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గురించి తెలియజేశారు. పంచప్రాణ ప్రతిజ్ఞను చేయించి ఐదుగురు మాజీ సైనికులకు ఘనంగా సన్మానించారు. అనంతరం దేశభక్తి నినాదాలతో కలిసి యాత్ర ప్రారంభమైంది. కార్యక్రమంలో డిఎల్ డిఒ. లక్ష్మీపతి, ఎంపిడిఒ భాను ప్రసాద్, ఐసిడిఎస్ సుజాత,ఎంఈఒ ప్రభాకర్ రెడ్డి, ఐటిబిపి డిప్యూటీ కమాండర్ అశోక్ కుమార్,లీలా భాగ్యలక్ష్మి పద్మావతి,జాతీయ యువజన కార్యకర్త కొమ్ము జగదీష్ బాబు,పంచాయతీ సర్పంచులు,సచివాలయ సిబ్బంది,ఇండో- టిబెట్ బార్డర్ పోలీస్ వారు పాల్గొని ఎంపిడిఒ కార్యాలయం నుంచి టౌన్ బ్యాంక్ సర్కిల్, సిటిఎం రోడ్డు మీదుగా అంబేద్కర్ సర్కిల్, జడ్పి హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామజ్యోతి సొసైటీ సౌజన్య, నెహ్రూ యువ కేంద్ర సభ్యులు టి.జస్వంత్, ఎం.భాను ప్రకాష్,విజయ్ భాస్కర్ మరియు పిల్లలు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ జగనన్న చేదోడు : కలెక్టర్

**ప్రజాశక్తి- రాయచోటి**

జగనన్న చేదోడు పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. గురువారం కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నుండి 'జగనన్న చేదోడు పథకం' నాలుగవ ఏడాది లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. జిల్లా రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు, టైలర్లు, రజకులు, నాయీ బ్రాహ్మణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువనున్న వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగడానికి, షాపులున్న రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్లకు ఏడాదికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామనిచెప్పారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ డబ్బు ఇతర అవసరాలకు ఉప యోగించకుండా తమ ఆదాయ వనరులను పెంచుకోవడానికి ఉపయో గించు కోవాలన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అర్హు లందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. జిల్లాలో సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉన్నట్లయితే వెంటనే తమకు దగ్గరలోని సచివాలయాలలో దరఖాస్తులు సమర్పిం చుకోవాలన్నారు. అనంతరం జగనన్న చేదోడు పథకానికి సంబంధించి వరుసగా నాలుగో ఏడాది జిల్లాలోని 12,641 మందికి రూ. 12,64,10,000 సంబంధించిన మెగా చెక్కును కలెక్టర్, జేసి చేతుల మీదగా టైలర్లు, రజకులు, నాయీ బ్రాహ్మణులు లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు.



అర్హులకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ గిరీష

# ఒపిఎస్‌ను అమలు చేయాల్సిందే

**- నిరవధిక దీక్షల్లో యుటిఎఫ్ డిమాండ్**

**ప్రజాశక్తి- రాయచోటి**

సిపిఎస్, జిపిఎస్ విధానాలను అంగీకరించమని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిందేనని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ జాబిర్ డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద పాత పెన్షన్ సాధనకై యుటియఫ్ జిల్లా నాయకత్వం నిరవధిక దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాత పెన్షన్ని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం చెబు తుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడు దల చేయాలని డిమాండ్ చేశారు. 100 సంవ త్సరాల వరకు ఆర్థిక భారమని చెప్పడాన్ని ఎద్దేవా చేశారు. పాదయాత్ర హామీని అమలు చేయకుండా దేశానికే ఆదర్శమని చెబుతున్న జిపిఎస్ విధానం, సిపిఎస్‌కు మరొక రూపం తప్ప ప్రత్యామ్నాయం కాదని విమర్శించారు. నమ్మించి ఉద్యోగ, ఉపాధ్యా యులను మోసం చేసిందని తెలిపారు. 2024 ఎన్నికలలో ఒపిఎస్ అమలు చేస్తామని చెప్పే పార్టీలకే ఉద్యోగ, ఉపా ధ్యాయ కుటుంబాలు మద్దతు ఇస్తాయని తెలిపారు. ఒపిఎస్‌అమలు చేసి ప్రజల పక్షాన ఉంటారా జిపిఎస్‌అమలు చేసి కార్పొరేట్ల పక్షాన ఉంటారో ప్రభుత్వాలు నిర్ణయి ంచుకోవాలని 33 సంవత్సరాల సర్వీసు పూర్తయి తేనే 50 శాతం పెన్షన్ ఇచ్చే జిపిఎస్, కాంట్రిబ్యూషన్ కట్టించుకునే జిపిఎస్ ఉద్యోగుల పాలిట మరణ శాసనం అని తెలిపారు. ఇప్పటికైె ప్రభుత్వం జిపిఎస్ కాకుండా ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలు ఓపిఎస్ సాధించేవరకు నిరవధికంగా కొనసాగుతాయని తెలియజేసారు. 20న అన్ని జిల్లాలోని రాజంపేట, పీలేరు, మద నపల్లి డివిజన్ కేంద్రాలలో దీక్షలు ప్రారం భమ వుతాయని తెలిపారు. పాత పెన్షన్ సాధించే దాకా నిరవధిక దీక్షలు అన్ని స్థాయిలలో కొనసా గుతా యన్నారు. జిల్లా కేంద్రంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్, షేక్ జాబిర్, జిల్లా కోశాధికారి బి.చంద్ర శేఖర్, జిల్లా సి పి యస్ కన్వీనర్ సి.వి. రమణ మూర్తి, జిల్లా కార్యదర్శి రమణయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు దావూద్,సి పి యస్ సబ్ కమిటీ సభ్యులు ఫయాజ్, ఇమ్రాన్ దీక్షలో ఎస్‌టియు నాయకులు శివారెడ్డి, రవీంద్ర రెడ్డి, బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రవిశంకర్, ఎపిటిఎఫ్ 257 జిల్లా అధ్యక్షులు ఏ హరిబాబు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. దీక్షకు మద్దతుగా యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి అక్రమ్ బాషా, రాయచోటి మండల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు హాఫీజుల్లా,రాజా రమేష్, సహాధ్యక్షులు రెడ్డి బసయ్య, సుండుపల్లె మండల అధ్యక్షుడు జి.శంకర్, వీరబల్లి మండల ప్రధాన కార్యదర్శి అమీన్, చిన్న మండెం మండల ప్రధాన కార్యదర్శి కిఫా యతుల్లా, కలకడ మండల ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, రమణయ్య, మధుసూదన్ రాజు పాల్గొన్నారు.




నిరవధిక దీక్షలు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

# నాడు - నేడు పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కో- ఆర్డినేటర్ కరుణాకర్**

**ప్రజాశక్తి- రాయచోటి**

జిల్లాలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న రెండవ విడత నాడు నేడు పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా నాడు-నేడు కో-ఆర్డినేటర్, జిల్లా సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి జి.కరుణాకర్ కోరారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పూర్వపు కడపకు చెందిన 15 మండలాల విద్యాశాఖాధికారులు, ఫీల్డ్ ఇంజినీర్లు, అంగన్వాడీ సిడిపిఒలు, సూపర్‌వైజర్లతో నాడు - నేడు పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరు లోపు అన్ని అంగన్వాడీలలో అదనపు తరగతి గదులపై కప్పు నిర్మాణం, మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో నాడు నేడుకు సంబంధించి అన్ని పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఏదైనా పాఠశాలల్లో, ఏదైనా పని ఈ నెలాఖరుకు సివిల్ వర్క్స్ ఇన్ ప్రోగ్రెస్ స్టేజీలో ఉంటే సంబంధిత ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖాధికారుల మీద క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఇఒ కార్యాలయ సూపరింటెండెంట్ అసదుల్లా, రాయచోటి మండల విద్యాశాఖాధికారి బాలాజీ నాయక్, 15 మండలాల మండల విద్యాశాఖాధికారులు, ఫీల్డ్ ఇంజినీర్లు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, సిడిపిఒలు పాల్గొన్నారు.

**పీలేరు :** ప్రభుత్వ విద్యాలయాల్లో జరుగుతున్న నాడు - నేడు పనులను రాష్ట్ర ప్రత్యేకధికారి, పరిశీలకులైన శ్రీనివాసులు పరిశీలించారు. గురువారం ఆయన పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల, బైపాస్ ఉర్దూ, తెలుగు, కోటపల్లి ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న నాడు - నేడు పనులను తనిఖీ చేశారు. ఇంత వరకు విడుదలైన, ఖర్చయిన నిధులు, వాటికి సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. మరుగుదొడ్లలో గాలి-వెలుతురు ఉండేటట్లు పనులు త్వరగా పూర్తి కావడానికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వై. లోకేశ్వర రెడ్డి, బి. పద్మావతమ్మ, ఫీల్డ్ ఇంజినీర్ రమేష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సురేంద్ర నాథరెడ్డి, ప్యారూఖాన్, బైపాస్ ఉర్దూ, తెలుగు, కోటపల్లి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాదిక్ ఆలి, బాలక్రిష్ణారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సి.ఆర్.పీలు మురళీధర్ రాజు, నాగరాజ, అశోక్, మాధవి, సచివాలయ సహాయ ఇంజనీర్ మహేంద్ర నాయక్, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పీలేరు : పనులపై ఆరా తీస్తున్న రాష్ట్ర ప్రత్యేకాధికారి శ్రీనివాసులు

# వ్యవసాయ ఉత్పత్తులకు అధిక ధరలు

**- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్**

**ప్రజాశక్తి-పీలేరు**

గ్యాప్ సర్టిఫికెట్ సాధించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు అధిక ధరలు లభిస్తాయన్న విషయాన్ని గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్ రైతులకు తెలియజేశారు. మండలంలోని కావలిపల్లె పంచాయతీ, మద్దెలచెరువు పాళెంలో 'గ్యాప్' సర్టిఫికెట్ సాధించిన రైతు రామ్మోహన్ పండించిన వేరుశనగ పంటలో గురువారం పొలంబడి నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను కేవలం స్థానిక మార్కెట్లలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయించుకోవడానికి గ్యాప్ సర్టిఫికెట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రసాయన వాడకం తగ్గించి, సేంద్రీయ ఎరువుల వాడకం పెంచడమే కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవడం ద్వారా తమ ఉత్పత్తులకు మంచి ధరలు సాధించుకునే విధానాలను రైతులు అవగాహన చేసుకోవాలన్నారు. విత్తన దశ నుంచి సమగ్ర సస్యరక్షణ చర్యలతోపాటు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కేవలం వేరుశనగ పంటలోనే కాకుండా ఇతర పంటల్లోనూ గ్యాప్ సర్టిఫికెట్ సాధించుకునేందుకు రైతులు ప్రయత్నించాలన్నారు. పీలేరు మండలం తలపులలోని అన్నమయ్య రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా అధిక శాతం మంది రైతులకు గ్యాప్ సర్టిఫికెట్ లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం ఆయన పంటకోత ప్రయోగం నిర్వహించారు. సాధారణ పద్ధతుల్లో ఎకరాకు 8 బస్తాలు పండించగా గ్యాప్ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా ఎకరాకు 13 బస్తాల దిగుబడి లభించిందన్నారు. ఆయనే స్వయంగా వేరుశనగకాయలను తూకం వేశారు. వేపులబైలు పంచాయతీలో నిర్వహించిన పంటకోత ప్రయోగంలోనూ ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో డ్యాబ్ సభ్యుడు బోదేషావలి, జిల్లా వనరుల కేంద్ర డీడీ సావిత్రి, ఏడీలు వైవి రమణరావు, శ్రీకాంత్, ఏఓలు రమాదేవి, షణ్ముగం, సుచిత, కెవికె కో-ఆర్డినేటర్ పాండురంగ, వ్యవసాయ శాస్త్రవేత్త సోమశేఖర్, ఏఈవోలు నజీర్, అల్తాఫ్, ఇంద్ర, జ్యోత్స్న, చైర్మన్ మల్లికార్జున పాల్గొన్నారు.



పంట దిగుబడిని తూకం వేస్తున్న వ్యవసాయాధికారి

## ఉప ముఖ్యమంత్రి ఆరోపణలు సబబు కాదు

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను టెర్రరిస్టులంటూ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్‌లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుంగనూరు సమావేశంలో మంత్రి నారాయణస్వామి టిడిపి కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, నారా భువనేశ్వరి వల్లనే చంద్రబాబు ఆరోగ్యం దెబ్బతిందని ఆరోపించడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అయ్యే ముందు టిడిపి నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని దిశానిర్దేశం చేశారన్నారు. అందుకు కట్టుబడి టిడిపి శ్రేణులు శాంతియుతంగా నిరసనలు చేస్తున్నాయని గుర్తు చేశారు. తప్పుడు వాగ్దానాలు ఇచ్చి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. అమ్మఒడి ఇంట్లో ఎంతమంది చదువుతుంటే వారందరికీ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు తప్పారన్నారు. 9 గంటలకు ఉచిత విద్యుత్ ఇస్తామని, సకాలంలో విద్యుత్ ఇవ్వక రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని విమర్శించారు. వైసిపి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి మంత్రి నారాయణస్వామి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వైసిపి పెద్దల మెప్పు పొందడానికి మంత్రి ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఒక గౌరవప్రదమైన ఉపముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా టిడిపిపై విమర్శలు మాని, రాష్ట్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి, మంత్రులు దృష్టి సారిస్తే మంచిదని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో గంగారపు నవీన్ చౌదరి, ఉమేష్ చంద్ర, ఆదినారాయణ, రామచంద్ర నాయుడు, నూర్జహాన్,విద్యాసాగర్ కందూరి రామయ్య పాల్గొన్నారు.

## సుగవాసిని కలిసిన 'చమర్తి'

**ప్రజాశక్తి - రాయచోటి**

జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యంను గురువారం టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. దుశాలవాకప్పి గజమాలతో సన్మానించారు. అనంతరం సుగవాసి బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తామిద్దరం చిన్నప్పటి నుంచి మంచి మిత్రులమని తెలుగుదేశం పార్టీలో ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి పార్టీలో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నామన్నారు. జగన్‌మోహన్‌రాజుకు పదవి రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, రాయచోటి సుమన్, సుండుపల్లి చిన్నబాబు, పెదబాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## 'మిట్స్'లో పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై అవగాహన

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఎంసిఎ విభాగం ఆధ్వర్యంలో కెరీర్ డెవలప్మెంట్, పర్స నాలిటీ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకృతి వనం ప్రసాద్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ కెరీర్‌పై శ్రద్ధ వహించడమే కాకుండా ఆరోగ్య విషయాలలో జాగ్రత్తలు వహించాలని చెప్పారు. మనం రోజు తీసుకొనే ఆహారం లో శ్రద్ధ వహించడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో, వ్యక్తిత్వ వికాసంలో, లక్ష్యాల్లో, సంస్కృతి, విలువలు, విశ్వాసాలు ప్రధానపాత్ర వహిస్తాయన్నారు. ప్రతి ఒక్కరికీ ఆత్మ విశ్వాసం, మానవ ప్రయత్నం, సాహసం, ధైర్యం, సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం వంటివి విజయాలను, వైఫల్యాలలను నిర్దేశిస్తాయి అని అన్నారు. మిల్లెట్స్‌లో ఎన్నో పోషకాలున్నాయి అని, ఎక్కువగా ఫైబర్, ప్రోటీన్స్ ఉండడంతో పాటు గ్లూటెన్ ఫ్రీ ఫుడ్‌గా ఇది పాపులర్ అని అన్నారు. ఇందులో పిండి పదార్థాలు, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయన్నారు. మనం తీసుకునే ఆహారమైన మనకు అనారోగ్యానికి గురికాకుండా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పురాతన కాలం నాటి మిల్లెట్స్ అనారోగ్యానికి కారణమయ్యే రోగాలను దూరం చేస్తాయని చెప్పారు. జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, సామలు మొదలైనవి చిరుధాన్యాలుగా వర్గీకరించవచ్చని, వీటిని తినడమే కాదు, సరైన రీతిలో వండటం కూడా ముఖ్యమేనని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

## హౌస్‌ఫెడ్ అభివృద్ధికి నిర్విరామ కృషి

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

హౌస్‌ఫెడ్ అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తాననని ముస్టూరు రామమోహన్ పేర్కొన్నారు. మదనపల్లి ఇఐఇ సిటిజన్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా నియ మితులైన సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా తనను నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పేదలు ఇళ్లు నిర్మించుకోడానికి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తామని,అదేవిధంగా ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఇళ్లు నిర్మించుకోవాలనే పేద కలలను తమ సంస్థ సాకారం చేస్తుందన్నారు. సహకార బ్యాంకు అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు పదవి దక్కడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

## చిన్నారులకు అన్నదానం

**మదనపల్లె అర్బన్ :** నిమ్మనపల్లి మండలం, చల్లవారిపల్లికి చెందిన శాంతమ్మ 5వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మదనపల్లి పట్టణంలోని చైతన్య అనాథ ఆశ్రమంలో చిన్నారులకు ఆమె కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరమూ ఆమె వర్ధంతి రోజున ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడం పరిపాటని చెప్పారు. ఈ ఏడాది అనాథాశ్రమంలో అన్నదానం చేశామన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ తల్లి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తున్న కుటుంబ సభ్యులను అభినందనలు తెలియజేశారు.



అబ్దుల్ కలీమ్‌కు నగదు విరాళాన్ని అందజేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు కరీమ్ సాహెబ్

# ఆరోగ్య సురక్షతో ఆరోగ్యకర సమాజం



వృద్ధురాలికి కంటి అద్దాలు అందజేస్తున్న కలెక్టర్

**ప్రజాశక్తి - రాయచోటి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని కలెక్టర్ గిరీష పిఎస్ అన్నారు. గురువారం రాయచోటి రూరల్ చెన్నముక్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు తీరును, పలు విభాగాలను మందుల నిల్వలను ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున జగనన్న సురక్ష ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇందులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్లకు చూపించుకోవడం జరుగుతోంది, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి వైద్య శిబిరంలో ఏడు రకాల పరీక్షలు తప్పనిసరిగా చేస్తున్నారని అన్నారు. ఇందులో అనీమియా, మధుమేహం, రక్తపోటు, కళ్ళ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. స్పెషలిస్ట్ డాక్టర్లు, జనరల్ డాక్టర్లు, రెగ్యులర్ ప్రభుత్వ డాక్టర్లతో పరీక్షలు చేసి ఖరీదైన మందులు ఇస్తున్నారు. ప్రతి వైద్య శిబిరంలో తప్పనిసరిగా కంటి వైద్యులు ఉంటారని, ప్రతి వైద్య శిబిరంలో అవసరమైన వారికి దాదాపు 120 మంది వరకు కంటి అద్దాలు ఇస్తున్నారు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ముగిసిన వెంటనే ఇంటింటికి ఎఎన్ఎం వచ్చి ఆరోగ్యశ్రీకి ఎవరెవరిని రెఫర్ చేశారో వారందరికి నెట్‌వర్క్ ఆస్పత్రి ద్వారా చికిత్స చేయిస్తారన్నారు. వాలంటీర్, ఏఎన్ఎంలు ఆరోగ్య సర్వేతో పాటు గ్రామ సచివాలయ పరిధిలోని సిడిఎన్‌సిడి సర్వే జాబితా వివరాలు ఆధారంగా రోగులను గుర్తించి ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకుండా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో ప్రజలందరూ ఈ జగనన్న సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు కోరారు. అనంతరం ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ముఖ్యమంత్రి జగనన్న ఎంతో పాటు పడుతున్నారని, అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను అత్యంత పటిష్టవంతంగా నిర్వహిస్తున్నందుకు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్ మమత, మండల స్పెషల్ అధికారి బి.రాజశేఖర్ రెడ్డి, ఎంపిటిసి రామచంద్రారెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.కొండయ్య, ఎంపీడీవో మల్ రెడ్డి, వైద్యాధికారులు, ప్రజలు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** మదనపల్లె మండలం కొత్తవారి పల్లి-2 విలేజ్ హెల్త్ క్లినికులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహి ంచారు. డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మీపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య సంరక్షనే లక్ష్యంగా మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు ఎంపిడిఒ భాను ప్రసాద్ మాట్లాడుతూ మదనపల్లి మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను విజయవంతంగా నిర్వహించడంతోపాటు ప్రజా ప్రతినిధులు,అధికారుల సమన్వయంతో ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బుడ్డన్న, ఎంపిటిసి ప్రియాంక సుధాకర్, పంచాయతీ కార్యదర్శి గిరిధర నాయక్,డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **నందలూరు :** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్ర చెరువుపల్లిలో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మెడికల్ క్యాంపులో ప్రతి ఒక్కరూ పరీక్షలు నిర్వహించుకోవాలని ఎంపిపి కోరారు. అనారోగ్యంగా ఉన్న వారికి విలువైన వైద్యం అందేలా ఆరోగ్య సురక్ష ద్వారా రెఫర్ చేసి సంబంధిత ఆస్పత్రిలో ఉచితంగా చికిత్స పొందేందుకు సదుపాయాలు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, ప్రభుత్వ వైద్యాధికారిని సృజన, డాక్టర్ చంద్రశేఖరెరెడ్డి, వైసిపి నాయకులు వాలంటీర్లు, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పెనగలూరు:** మండలంలోని కొండూరు సచివాలయం ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎపి స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని వైద్యసేవలు పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కొండూరు సౌందర్య మండల తాసిల్దార్ శ్రీధర్‌రావు, ఎంపిడిఒ వరప్రసాద్, ఎఒ పద్మభూషణ్‌రెడ్డి, జడ్పిటిసి సుబ్బరాయుడు, సర్పంచ్, ఎం మురళీమోహన్, సచివాలయ ఉద్యోగులు వాలంటరీలు పాల్గొన్నారు.

## ఉర్దూ భాష ప్రాచుర్యాన్ని విస్తరింపజేయాలి

**వాల్మీకిపురం :** ఉర్దూ భాష ప్రాచుర్యాన్ని, గొప్పతనాన్ని , విశిష్టతను విస్తరింపజేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ కోరారు. గురువారం వాల్మీకిపురంలోని ఉర్దూ అకాడమీ కేంద్రంలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉర్దూ భాష ఎంతో ప్రాచీనమైందని, ఈ భాష తియ్యదనాన్ని, మాధుర్యాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించే విధంగా స్థానిక ఉర్దూ అకాడమీ కేంద్ర అభివృద్ధి కమిటీ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉర్దూ భాషను ద్వితీయ అధికార భాషగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉర్దూ భాషలో ఆయా కార్యాలయాల బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉర్దూ అకాడమీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఇలాంటి అంశాలపై శ్రద్ధ చూపాలని, దీనివల్ల ఉర్దూ భాష ఔన్నత్యం మరింత పెరుగుతుందన్నారు. రెండు, మూడు నెలలకోసారి ఉర్దూ భాషకు సంబంధించిన సాహితీ కార్యక్రమాలను నిర్వహించాలని, ఇందులో భాగంగా ఉర్దూ కవి సమ్మేళనాలు, సెమినార్లు, ఉర్దూ భాష వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వాల్మీకిపురంలో ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం, గ్రంథాలయాలకు సొంత భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కోసం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని కలిసి స్థల సేకరణకు కృషి చేయాలన్నారు. అనంతరం విశ్రాంత హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ కరీమ్ సాహెబ్ వాల్మీకిపురం ఉర్దూ అకాడమీ కేంద్రంలో వసతుల కల్పనకు రూ. ఐదు వేలను నగదు విరాళంగా అందించారు. సమావేశంలో అమీర్ హుస్సేన్, జవాద్ హుస్సేన్, మహబూబ్ బాషా, జిఎస్ బషీర్ అహ్మద్, సాదిక్ అహ్మద్, మహబూబ్ అలీ ఖాన్, గ్రంథాలయ అధికారులు ఆబిద్ హుస్సేన్, జాహెద్ హుస్సేన్, కంప్యూటర్ సెంటర్ ఇన్చార్జి ఫైరోజ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

## మహేష్‌ను సన్మానించిన పసుపులేటి

**మదనపల్లె అర్బన్ :** జనసేన పార్టీ మదనపల్లి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మై ఫోర్స్ మహేష్‌ను జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా గురువారం చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మై ఫోర్స్ మహేష్‌ను ఘనంగా పుష్పగుచ్ఛంతో సన్మానించారు ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ విధివిధాలను ఆశయాలను ప్రజలకు తీసుకెళ్తూ పార్టీ నిర్ణయించిన ప్రతి కార్యక్రమం ఇంటింటికి తీసుకెళ్తున్న మహేష్‌ను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిర్మించడం నియమించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కష్టపడే ప్రతి ఒక్కరికి జనసేన పార్టీలో ఉన్నత పదవులు వస్తుందనడానికి మై ఫోర్స్ మహేష్‌కు పదవి రావడం ఉదాహరణ అని తెలియజేశారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకుపటి సుభాషిని మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం ముందు నుంచి పవన్ కళ్యాణ్ ఆశయాన్ని ప్రజలకు తెలుసుకున్న మహేష్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవి రావడం ఆనందంగా ఉందన్నారు. చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ అమర్ నారాయణ మాట్లాడుతూ మై ఫోర్స్ మహేష్‌తో పాటు జనసేన పార్టీలో ముందు నుంచి కష్టపడి పని చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.



రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

## అభివృద్ధి పనులకు శ్రీకారం

**ప్రజాశక్తి-నిమ్మనపల్లి**

మండల పరిధిలోని వెంగంవారిపల్లి పంచాయతీలో అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయని సర్పంచ్ జి.శ్రీవాణినవీన్ తెలిపారు. వెంగంవారిపల్లె నుంచి ఎర్రంవారిపల్లెకు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించిందని అన్నారు. అందులో భాగంగా గ్రామాలలోని పల్లెలకు అంతర్గత రోడ్డులను నిర్మించాలని పనులను ప్రస్తుతం చేపట్టినట్లు తెలిపారు. వెంగంవారి పల్లి పంచాయతీ పరిధిలో బాలినాయనపల్లి నుంచి జంగంవారిపల్లి, వెంగంవారిపల్లి నుంచి ఎర్రం వారిపల్లి, సఖిబండవారిపల్లి నుంచి పడమటివారి పల్లి, వెంగళవారిపల్లె రోడ్డు నుంచి నాగంవారి పల్లికు, కందూరు రోడ్డు నుంచి యర్రంవారి పల్లి లింక్ రోడ్డు లోకి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాషా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అవసరమైన పనులను ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.శ్రీవాణి, వైసిపి నాయకులు నవీన్, సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## టిడిపి నాయకులకు బెయిల్ మంజూరు

**ప్రజాశక్తి-ములకలచెరువు**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టుల సందర్శన పర్యటనలో భాగంగా తంబళ్లపల్లి నియోజకవర్గం అంగళ్లులో పర్యటించారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో టిడిపి నాయకులపై కేసులు పెట్టారు. కేసుల్లో కేసు నంబరు 75, 79 లో ఉన్న టిడిపి నాయకులు ములకలచెరువు మండల కన్వీనర్ పాలగిరి సిద్దా, బి.కొత్తకోట మండల కన్వీనర్ నారాయణస్వామిరెడ్డి, కురబలకోట మండల కన్వీనర్ వైజి సురేంద్ర, తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి వైజి రమణ, తంబళ్లపల్లి క్లస్టర్ ఇంఛార్జి బేరి శ్రీనివాసులు, శంకర్ యాదవ్ వ్యక్తిగత సహాయకుడు నాగార్జున, ఐటీడీపి అధ్యక్షుడు సాగర్ కుమార్, బురకాయలకోట శ్రీనివాసులు నాయుడులకు గురువారం మదనపల్లి సెషన్స్ కోర్టులో బెయిలు మంజూరు చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో పెద్దమండ్యం మండల కన్వీనర్ జిట్టా వెంకటరమణ, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు సుధాకర్ నాయుడు పాల్గొన్నారు.

## నేడు కదిరాయిచెరువులో గడపగడపకూ..

**ప్రజాశక్తి- కలకడ**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కదిరాయి చెరువు పంచాయతీలో నిర్వహిస్తున్నట్లు మండల వైసిపి కన్వీనర్ కమలాకర్‌రెడ్డి తెలిపారు.మండలంలోని కదిరాయి చెరువు పంచాయతీ చెరువుముందరపల్లి, కదిరాయచెరువు చిన్నగోగులవారిపల్లి, వడ్డిపల్లి, బాటవారివడ్డిపల్లి, నడిమి వడ్డిపల్లి, బొంతలవారిపల్లి తదితర గ్రామాలలో పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి పర్యటించి ప్రజా సమస్యలపై పరిష్కరించనున్నట్లు తెలిపారు.

## పట్టు సాగుపై రైతులకు అవగాహన

**ప్రజాశక్తి-నిమ్మనపల్లి**

పట్టు సాగు పై రైతులు అవగాహన పెంచుకొని, పట్టు గూళ్ల పెంపకానికి ఆసిక్త చూపాలని పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పుత్త రామ్‌మోహన్ తెలిపారు. గురువారం కొండయ్యగారిపల్లి సచివాలయంలో సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి లతో కలసి రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుగూళ్ల పెంపకం ద్వారా రైతులకు చేకురే లబ్దిని వివరించారు. జనరల్ కేటగిరి, బిసి కేటగిరి రైతులకు 75 శాతం, ఎస్‌సి, ఎస్‌టి కేటగిరి రైతులకు 90 శాతం ప్రభుత్వం రాయితీ ఇస్తున్నాదని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ రెడ్డిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతుల కోసం అహర్నిశలు సరి కొత్త విధానాలు ప్రవేశ పెట్టి రైతు శ్రేయస్సు ముఖ్యం అని ఆలోచిస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుకు విత్తనాలు నుంచి పంట కొనుగోలు వరకు ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్క రైతు పట్టు గూళ్ల పెంపకంపై ఆసక్తి చూపాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వినర్ సదాశివ రెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, ఫిషరీ చైర్మన్ రమణ రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ నవీన్ కుమార్‌రెడ్డి, నాయకులు శశిధర్ రెడ్డి, సచివాలయ పట్టు పరిశ్రమ సహాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రైల్వే కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

**ప్రజాశక్తి-నందలూరు**

సికింద్రాబాద్ రైల్వే కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలు నందలూరు రైల్వే కేంద్రంలో గురువారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 213 ఓట్లకు గాను 152 ఓట్లు పోలయ్యాయి. గుంతకల్లు డివిజన్‌కు సంబంధించి 28మంది డెలికేట్స్ పోటీ చేశారు. ప్రతి ఓటరు 28 మందికి తమ ఓటును వేశారు. ఈ ఎన్నికలకు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా మహమ్మదుల్లా ,పోలింగ్ ఆఫీసర్‌గా సురేష్‌కుమార్ వ్యవహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వే పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## నాణ్యమైన సరుకులు అందించాలి

**ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి**



గోదాము తనిఖీ చేస్తున్న జిల్లా మేనేజర్ శివరామమూర్తి

మండల కేంద్రంలోని లక్కిరెడ్డిపల్లి పౌరసరఫరాల గోదామును గురువారం జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శివ రామమూర్తి, జిల్లా పౌరసర ఫరాల అధికారి రఘురాం, కడప ఫుడ్ సేఫ్టీ అధికారి గోదాముని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌక దుకాణాలకు పంపిణీ చేయు నిత్యవసర వస్తువులను సమయం లోపు పంపిణీ చేయాల న్నారు. నాణ్యమైన సరుకులను చౌక దుకాణాలకు పంపిణీ చేయాలని గోదాము ఇన్ ఛార్జిని ఆదేశించారు.అనంతరం గోదాము దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో గోదాము ఇన్‌ఛార్జి మల్లికార్జునబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-తంబళ్లపల్లె**

మండలంలోని గ్రంథాలయానికి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జిలానీబాషా పేర్కొన్నారు. గురువారం విద్యార్థులు చిన్నారులందరూ వెళ్లి దినపత్రికల్లో కథల పుస్తకాలు చదువుకుంటున్నారు. ఈ సందర్భంగా జిలానీబాష మాట్లాడుతూ దసరా సెలవుల కావడంతో గ్రంథాలయంలో చదవడం మాకు ఇష్టం అంటూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం, సాయంత్రం గంట పాటు పిల్లలకు దినపత్రికలు కథలు, స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర పుస్తకాలను చదివినిస్తున్నట్లు చెప్పారు.



గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు :ఎంపీ

**ప్రజాశక్తి-పుల్లంపేట**



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎంపీ, ఎమ్మెల్యే

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పివిజి పల్లి గ్రామ సచివాల య పరిధిలోని అనంతయ్య గారి పల్లి, రాజుగారిపల్లి దళితవాడు, వత్తలూరు గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాలలో గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతు న్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కులం, మతం, పార్టీ బేధం లేకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి సమస్యలకు తావు లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన తీసుకొచ్చారని చెప్పారు. నాడు-నేడు ద్వారా విద్య వ్యవస్థలో అనూహ్య మార్పులు తీసుకొచ్చారని, విద్య, వైద్యం గురించి పేద బడుగు బలహీన వర్గాల గురించి సీఎం ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. గ్రామంలో పర్యటిస్తున్నప్పుడు నాడు నేడు పనులను ఎంపీ పరిశీ లించి వాటి నిర్మాణ స్థితిగతుల గురించి సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న వినతులను సమస్యలను అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి, సచివాలయల కన్వీనర్ నాగిరెడ్డి, హరినాథరెడ్డి, తహశీల్దార్ నరసింహ కుమార్, ఎంపిడిఒ రఘురాం, ఇఒపిఆర్‌డి ప్రకాశం, మండల కన్వీనర్ సయ్యద్‌ముస్తాక్, టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు పాల్గొన్నారు. **కలికిరి :** నవరత్నాలతో పేదలకు ఆర్థిక భరోసా కలిగిందని గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక మండల కేంద్రంలోని టెలిఫోన్ ఎక్ఛేంజ్ ఎస్‌టి కాలనీ, వెంకటేశ్వరపురంలో గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన దగ్గరకు వచ్చిన సమస్య లను, అర్జీలను సంబంధిత అధికారులకు తెలియజేసి అక్కడక్కడ పరిష్కారం చేస్తామన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా నేరుగా లబ్ధి దారులకు ఖాతాలో నగదు జమ చేయడం వైసిపి ప్రభుత్వం లోని జగనన్నకే సాధ్యమని కనుక ప్రజల గమనించి మరొకసారి అత్యధిక మెజార్టీతో వైసిపి పార్టీకి ఘనవిజయం సాధించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్‌రెడ్డి, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజ లోకవర్ధన్, నల్లారి తిమ్మారెడ్డి, సహకార బ్యాంకు చైర్మన్ నల్లారి శ్రీకర్‌రెడ్డి, ఎస్‌సి సెల్ కార్యదర్శి వి హరి, వెంకట్ రెడ్డి, వేంపల్లి ఫయాజ్, వేంపల్లి బావాజీ, సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు :'మేడా'



గ్రామసచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, జడ్‌పి చైర్మన్

**ప్రజాశక్తి-వీరబల్లి**

గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని స్థానిక ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని సానిపాయి గ్రామ సచివాలయం, ఆరోగ్య కేంద్రాన్ని సర్పంచ్ నేతి ఆంజనేయులు, ఎంపిటిసి నేతి రెడ్డమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుక వచ్చారన్నారు. ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెట్టిన నవరత్న పథకాలలో కేవలం రెండు సంవత్సరాల కాలంలో నూటికి నూరు శాతం హామీలన్నీ పూర్తి చేయడం జరిగిందన్నారు. సచివాలయం వ్యవస్థ అనేది విజయవాడలో సెక్రటేరియట్ ఎలాంటిదో ఈ గ్రామానికి అలాంటిది అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, వైసిపి యువ నాయకుడు గాలివీటి వీరనాగిరెడ్డి, జడ్‌పిటిసి శివరాంగౌడ్, స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఎంపిడిఒ మల్లీశ్వరి, డాక్టర్ వినయ్‌బాబు, సిఐ తులసీరామ్, వెటర్నరీ ఎడి, ఎపిఒనాగరాజా, ఎటిఎం ఖాదరవల్లి పాల్గొన్నారు.

# వేలానికి నోచుకోని అద్దె గదులు

### ప్రభుత్వ ఆదాయానికి గండి

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

నగర పంచాయతీ పరిధిలోని అద్దె రూములకు 2018 మే నెలలో మూడు సంవత్సరాలు కాలపరి మితితో వేలంపాట నిర్వహించారు. గడువు ముగిసి మూడేళ్లు పూర్తయినా ఆ గదులు తిరిగి వేలానికి నోచుకోకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. పట్టణంలోని మదనపల్లి రోడ్డు, పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న రూములకు ఇచ్చిన గడువు ముగిసి మూడేళ్లు పూర్తయినప్పటికీ, తదుపరి వేలం నిర్వహించడం పోవడంపై పట్టణ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చాలా బాగా వ్యాపారం జరిగే ఈ ప్రాంతంలో నగర పంచాయతీకి చెందిన గదులను అద్దెకు ఇవ్వకపోవడంపై ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. రెండేళ్ల కాలపరిమితితో హెచ్చుపాటదారులకు గదులు అప్పగించారు. లాక్‌డౌన్ కారణంగా ఆరు నెలలు పెంచాలని నిర్వాహకులు కోరగడంతో గడువు పొడిగించినట్లు తెలిపారు. అప్పుడు కూడా గడువు పొడిగించారు గానీ, నెలనెల రావలసిన రూముల అద్దెను వసూలు చేయడం మాత్రం మరిచారు.



నగర పంచాయతీ అద్దె గదులు

ఇదే అదునుగా చేసుకొని వేలంపాటలు అద్దె రూముల్లో ఉన్నవారు కాలం గడిపేసుకుంటూ వచ్చారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అద్దె రూములకు వేలంపాటలు నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూడాలని పలువురు పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎంపిపి



సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న తహశీల్దార్ ఖాజాబీ

**ప్రజాశక్తి-గుర్రంకొండ**

ప్రజా సమస్యలు పరిష్కారమే అజెండా మండల సమావేశం జరిగిందని ఎంపిపి సీతమ్మ పేర్కొన్నారు. గురువారం మండల సర్వసభ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు హాజరై మండల అభివృద్ధి నివేదికను తెలియపరిచారు. ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షులు నక్క చంద్రశేఖర్ మాట్లాడుతూ సరిమడుగు గ్రామంలో రీ సర్వే అనేక అవకతవకలు జరిగాయని డిజిటల్ పాస్ బుక్కులలో లో భ్ధిదారుల భూమి విస్తీర్ణ సరిగా నమోదు కాలేదన్నారు. రీసర్వేలో నాటిన రాళ్లను ప్రజలు పెరికి పారవేస్తున్నారని సభా దిష్టికి తెచ్చారు. గుర్రంకొండ ఎంపిటిసి కదిరుల్ల మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో కొందరు వ్యక్తులు ఖాళీగా ఉన్న జాగాలను లక్షలలో అమ్మకాలు జరుపుతున్నారని ఈ విషయాన్ని గత మండల సమావేశ దృష్టికి తీసుకువచ్చిన అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కొత్తగా వేసిన లేఅవుట్‌లో డబ్బు ఇచ్చిన వారికే అధికారులు ఇళ్ల మంజూరు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని తెలపగా స్పందించిన తహశీల్దార్ ఖాజాబీ అలాంటివారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తెస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌బికె చైర్మన్ జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ సమావేశానికి అధికారులు రాకపోవడం ఆవేదన తెలిపారు. తరిగొండ గ్రామంలో బియ్యము అందివ్వడకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు త్రీవ ఆవేదన చెందుతున్నారని ఎంపిటిసి సభా దృష్టికి తెచ్చారు. ఉలవలు పంపిణీ 29 లక్షల సబ్సిడీతో మండలానికి మంజూరు అవడంతో రైతులు అందించామని ఎఒ రత్నమ్మ తెలిపారు. అనంతరం మండల ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతిధులు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని అప్పుడే సర్వసర సమావేశ విలువ తెలుస్తుందని ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, రావణక్, ఎంపిటిసి రాజగోపాల్ పాల్గొన్నారు.

## గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాశక్తి-రాయచోటి**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా గ్యాస్ కనెక్షన్ లేని పేద ప్రజలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నారని జాయింట్ కలెక్టర్ పర్మాన్‌ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా ఉజ్వల కమిటీతో సమావేశం నిర్వహించి గ్యాస్ కనెక్షన్ మంజూరుపై సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఉజ్వల పథకం కింద ఏ విధమైన గ్యాస్ కనెక్షన్ లేని పేద ప్రజలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నారని న్నారు. గ్యాస్ స్టవ్ కూడా ఉచితంగా ఇస్తారునీ తెలిపారు. మొట్ట మొదటి గ్యాస్ సిలిండర్ కూడా ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కనెక్షన్ల జారీకి సంసిద్ధతపై జాయింట్ కలెక్టర్ భారత ప్రభుత్వ రంగ సంస్థలైన టువంటి భారత్ పెటోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెటోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఏరియా సేల్స్ అధికారులతో సమీకించారు. ఏరియా సేల్స్ అధికారులు తాము పూర్తి సంసిద్ధంగా ఉన్నామని, ఈ కనెక్షన్లు జారీ చేయడానికి ఇకెవైసి ప్రక్రియ కూడా మొదలు పెట్టామని తెలిపారు.అర్హులైన పేద ప్రజలు బిపిఎల్ సర్టిఫికేట్, కుల ధృవ పత్రం, ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్, బ్యాంక్ అక్కౌంట్ సంబదిత పత్రరాలను దగ్గరలోని ఎల్‌పిజి సరఫరాల దగ్గరకానీ, ఆన్‌లైన్ ద్వారా www.pmuy.gov.in ధరఖాస్తు చేసుకొనగలరని తెలిపారు.

## రేషన్ పంపిణీ గడువు పెంపు

**ప్రజాశక్తి-రాయచోటి**

జిల్లాలోని బియ్యము కార్డుదారులకు ఈ నెల రేషన్ పంపిణీ గడువు తేదీ 21 వరకు పొడిగించినట్లు జాయింట్ కలెక్టర్ పర్మాన అహ్మద్‌ఖాన్ గురు వారం ప్రకటన పేర్కొన్నారు. ఎవరైనా బియ్యము కార్డు దారులు ఇంకనూ వారి రేషన్ సరుకులను తీసుకొననియెడల, ప్రజా పంపిణీ వ్యవస్థ పథకం కింద ప్రత్యేక వాహనముల ద్వారా మీ ఇంటి వద్ద మీ కార్డులోని ప్రతి వ్యక్తికి ఐదు కిలోల చొప్పున సార్టెక్స్ చేయబడిన నాణ్యమైన బియ్యం ఉచితముగా పంపిణీ చేయబడు తుందని తెలిపారు. ప్రతి బియ్యం కార్డుకు రాగులు కేజీ నుండి 3 కేజీలు ఉచితముగా పొందవచ్చున్నారు., గోదుమపిండి 1 కేజీ రూ16కు, చెక్కెర తెల్ల రూ.17, అంత్యోదయ కార్డుకు కేజి చెక్కర రు.13.50గా నగదు చెల్లించి పొందవచ్చునని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకములో భాగముగా జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాల వారు నెల వారి ఫోర్టీఫైడ్ బియ్యం కోటా, అంగన్వాడీ కేంద్రాలు నెల వారి ఫోర్టీఫైడ్ బియ్యం, కందిపప్పు, నూనె, సరకులను యండియూ వాహనముల ద్వారా పొందుటకు గడువు 21 తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కే సిబ్బంది వెంటనే సరుకులను తీసుకోవాలని తెలిపారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

**ప్రజాశక్తి - రాయచోటి టౌన్**



కన్‌స్ట్రక్షన్ ప్లానర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్

పట్టణంలో కన్స్ట్రక్షన్ ప్లానర్ కార్యాలయం ఏర్పాటు చేయడం హర్షణీయమని వైసిపి మదనపల్లి నియోజ కవర్గ పరిశీ లకులు హబీబుల్లాఖాన్ అన్నారు. రాయచోటి పట్టణంలోని పెట్రోల్ బంకు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎకె కన్స్ట్రక్షన్ అండ్ ప్లానర్స్ కార్యాలయం ప్రారం భంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సలావుద్దీన్ ఖాన్‌తో కలిసి ఆయన ప్రారం భించారు. జిల్లా కేంద్రం కావడంతో పట్టణంలో ఎక్కువగా నిర్మా ణాలు జరుగుతున్నాయని ఎకె కన్స్ట్రక్షన్ అండ్ ప్లానర్స్ నుఏర్పాటు చేయడం సంతోషదాయకమని అన్నారు. ప్రతి ఒక్కరికీ అందుబాటు ధరలు ఉంచి, నాణ్యమైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని యజమాన్యానికి సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, కెటిసిఎస్ యూసుఫ్, ఇస్లాంఖాన్, ఇర్షాద్, ముబారక్, మక్బూల్, చాన్‌బాషా, ఫయాజ్, పజిల్, ఇనాయత్, మొహమ్మద్ హుస్సేన్, ముస్లిం మైనార్టీనాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.




మానవతా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

## ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథం అలవర్చుకోవాలి

**ప్రజాశక్తి-కలికిరి**

ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథం అలవర్చుకోవాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక ఇందిరమ్మ కాలనీలో నూతనంగా స్థాపించిన మానవత స్వచ్ఛంద సంస్థ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయం చేయాలనే సంకల్పంతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఎంతో మంది పేద ప్రజలను ఆదుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలే కాకుండా నాయకులు కూడా సహకరించి మారుమూల గ్రామాల్లోని నిరుపేదలకు సైతం సహాయం అందే విధంగా చూడాలన్నారు. సేవా భావంతో మానవతాసంస్థను స్థాపించిన రామ చంద్రారెడ్డిని, వారికి సహాయ సహకారాలు అందిస్తున్న రత్నశేఖర్ రెడ్డి, ఉత్తమ కుమార్‌రెడ్డి మానవతా సభ్యులను అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకు ని ఇలాంటి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా చేసి సేవాభావం చాటు కోవాలని పిలుపనిచ్చారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్, ఎపిఎం డిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు నల్లారి తిమ్మారెడ్డి, నాయకులు సతీష్‌రెడ్డి, వేంపల్లి ఖాదర్‌బాషా, బోగేష్ పాల్గొన్నారు.



కమిటీ సభ్యులకు నియామక పత్రాన్ని అందిస్తున్న సుబ్రమణ్యం

## కాపు సంక్షేమ సేన కమిటీ నియామకం

### - హాజరైన జనసేన పార్టీ ప్రముఖులు

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

కాపుసంక్షేమ సేన తంబళ్లపల్లి నియోజకవర్గపు కమిటీ నియామకాలను గురువారం మాజీ కడప జిల్లా పరిషత్ చైర్మన్ సుగవాసి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్థానిక గట్టు రాజన్న నివాసంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బలిజలు ఐక్యత, రాజ్యాధికారం వైపు పయనించాలని దిశా నిర్దేశం చేశారు.వర్కింగ్ ప్రెసిడెంట్ బుడ్డా శరత్ బాబు మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు వంశస్థులమని, మనకు పాలన తెలుసనీ,రాష్టానికి పవన్‌కల్యాణ్ పాలన అవసరమన్నారు. అధ్యక్షులు రెడ్డిరాణి మాట్లాడుతూ రాష్టంలో పాలన కుంటుపడిందని, రాష్టంలో బటన్ నొక్కే సిఎం, సంపద సృష్టించడంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్టాన్ని అరాచక వైసిపి పాలన నుంచి రక్షించాలని, రాష్టంలో మనతో కలిపి మిగతా జాతులు 82 శాతం ఉన్నాయని అన్నారు. ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి స్థానంలో పవన్‌కల్యాణ్‌ను కూర్చో పెడతామని జనసేన-టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మధు, జనసేన నాయకులు ధారం అనిత, కెఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డి రాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ బుడ్డా శరత్ బాబు, కెఎస్‌ఎస్ తంబళ్లపల్లి అధ్యక్షులు అధికారి దేవేంద్ర, జిల్లా కార్యదర్శి పీవీ రమణ, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు సాయిప్రభ, జిల్లాలోని కెఎస్‌ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**ప్రజాశక్తి-నందలూరు**

నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు గురువారం మోహిని అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గ్రామ పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆలయ అర్చకులు చెరుకుముడి మృత్యుంజయశర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం, నిర్వహించారు. సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకు మార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శెట్టి ఉమ్మడిశెట్టి నరసింహారావు, అధ్యక్ష, కార్యదర్శులు నరసింహస్వామి, మాకం వెంకటకుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగసురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు గెలివి జయలక్ష్మి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# క్రైం కార్నర్



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## ద్విచక్ర వాహనాన్ని దగ్ధం చేసిన దుండగులు

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

పట్టణంలోని స్థానిక బైపాస్ రోడ్డులోని ఓఇంటి ముందు నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు దగ్ధం చేసి, అనంతరం ఇంటి తలుపు ముందు గోనెసంచులు, రబ్బర్లు వేసి మంటలు పెట్టి పరారయ్యారని బాధితులు తెలిపారు. ఒక్కసారిగా శబ్దాలు రావడంతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూసి మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. కక్షపూరితంగానే తమ ఇంటిపై ఇంత దారుణానికి తెగబడ్డారని, ఇంతవరకు తమకు ఎవరితోనూ విభేదాలు లేవంటూ బాధితుడు విష్ణుకుమార్ తెలిపారు. ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన దుండగులను అరెస్ట్ చేసి, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేస్తామని చెప్పారు.

## ఎదురెదురుగా బైక్‌లు ఢీ

### - ఆరుగురికి తీవ్రగాయాలు

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో అరుగురికి తీవ్రంగా గాయపడిన సంఘటన పిటిఎం మండలం కుమ్మరపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మద్దయ్యగారిపల్లికి చెందిన వి.చిరంజీవి తన కొడుకులు శివసాయి, వినోద్‌లకు జ్వరం వస్తోందని గురువారం బి.కొత్తకోట ప్రభుత్వ ఆస్పత్రికి బైకులో బయలుదేరాని తెలిపారు. స్కూటర్ మార్గ మధ్యంలోని కుమ్మర పల్లి వద్దకు రాగానే, కుమ్మరిపల్లికి చెందిన ముగ్గురు యువకులు బైకులో వేగంగా వస్తూ చిరంజీవి బైకును ఢీకొన్నారని అన్నారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన తండ్రి బిడ్డలతో పాటు ఎదురుగా వస్తున్న బైకులోని ముగ్గురు మొత్తం అరుగురు గాయపడ్డారని చెప్పారు. గాయపడ్డ వారిలో చిరంజీవి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఘటన స్థలానికి చేరుకుని పిటిఎం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.